**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 27.07.2025** **సమయం: 18.10 గంటలు**

ముఖ్యాంశాలు

1. స్వయం సమృద్ధి, స్వావలంబన లతో భారత్ అన్ని రంగాలలో గుణాత్మక ప్రగతి సాధిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో పేర్కొన్నారు.
2. కొత్త రేషన్ కార్డులు మంజూరు అయిన వారికి ఆగస్టు నుంచి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం సరఫరా చేస్తామని రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.
3. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించి, వారి అభ్యున్నతికి కృషి చేస్తోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.
4. ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, బిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కె.తారక రామారావు విమర్శించారు.

..........................................................................

**మన్ కీ బాత్**

దేశంలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగం ఎంతో మందికి ఉపాధిని అందింస్తోందని, అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం చేనేత రంగానికి చేయూతను అందిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ రోజు ఉదయం ఆకాశవాణి మన్ కీ బాత్ 124 వ

సంచికలో ఆయన మాట్లాడుతూ...అభివృద్ధి చెందిన మనదేశం పురోగతి సాధించడంలో చేనేత రంగానికి కూడా ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.

**బైట్ 1............**

ఆగస్టు నెలను విప్లవ మాసంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. క్విట్ ఇండియా ఉద్యమ ప్రారంభం, స్వాతంత్ర్య దినోత్సవం తో సహా ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల సాటి లేని మేటి త్యాగాలకు ఆగస్టు ప్రతీకగా నిలుస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**బైట్ 2............**

స్వయం సమృద్ధి, స్వావలంబనలతో మనదేశం వేగంగా పురోగమిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. స్థానిక ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించే వోకల్ ఫర్ లోకల్ ఉద్యమం ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో తయారైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయండి, విక్రయించండి అని ఆయన పిలుపునిచ్చారు.

**బైట్ 3...............**

నగరాలు, పట్టణాలలో పర్యావరణానికి అనుగుణంగా పరిశుభ్రత విషయంలో వివిధ మార్గాలను అవలంభిస్తున్నాయని వాటిలో వ్యర్థాల నిర్వహణకు  చాలా ప్రాధాన్యత ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్లేషించారు. ప్రజల ఆరోగ్యానికి వ్యర్థాల నిర్వహణ ముఖ్యమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. అలాగే నీటి నిర్వహణ విషయంలో కరాడ్, విజయవాడ లలో చేపట్టిన కార్యక్రమాలు కొత్త ఉదహరణలుగా నిలుస్తాయన్నారు.

**బైట్ 4..............**

శుభకరమైన, మంగళకరమైన  శ్రావణ మాసం ఎన్నో పర్వాల సమాహారం అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రకృతి సస్యశ్యామలంగా శోభిల్లే ఈ శ్రావణం సమాజానికి, ప్రకృతికి

ఉన్న అవినావభావ సంబంధాన్ని ఆవిష్కరిస్తుందని ఆయన అన్నారు. శ్రావణంలో వచ్చే పర్వదినాల సందర్భంగా దేశప్రజలకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు.

బైట్ 5.............

**ఎం కె బి. రియాక్షన్ :**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం పై పలువురి స్పందన ........

బైట్స్ ............

**అనౌన్స్మెంట్ :**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం తెలుగు అనువాదాన్ని ఆకాశవాణి ఈ రాత్రి 8 గంటలకు పున:ప్రసారం చేస్తుంది.

**రఘునందన్ రావు..**

ప్రతి వ్యక్తీ ఆరోగ్యం పై శ్రద్ధ పెడితేనే ఆరోగ్యవంతమైన సమాజం సాకారం అవుతుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సిద్ధిపేట్ లో ఈ రోజు రంగనాయక సాగర్ రిజర్వాయర్ పై నిర్వహించిన మూడో విడత హాఫ్ మారథాన్ ను ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మారథాన్ లో గెలుపొందిన విజేతలకు ఎంపీ బహుమతులను అందజేశారు.

బైట్ .............

సిద్దిపేట జిల్లా పీటీసీ..

**ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు :**

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధికంగా నిధులు కేటాయించి వారి అభ్యున్నతికి కృషి చేస్తోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

పీటీసీ నల్లగొండ జిల్లా

**కెటిఆర్**

ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఈ విషయంలో మహిళలను ప్రభుత్వం మోసం చేసిందని బిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కె.తారక రామారావు విమర్శించారు.

వరంగల్, పిటిసి

**పొన్నం ప్రభాకర్ :**

కొత్త రేషన్ కార్డులు మంజూరు అయిన వారికి ఆగస్టు నుండి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం సరఫరా చేస్తామని రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ రోజు సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ లో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులతో పాటు, కళ్యాణ లక్ష్మి, CMRF, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

సిద్దిపేట జిల్లా పీటీసీ..

**స్థానిక సంస్థల ఎన్నికలు :**

స్థానిక సంస్థల ఎన్నికలను రెండు దశల్లో పూర్తి చేసేందుకు సిద్దంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంచాయితీ రాజ్ శాఖ ప్రతిపాదనలు పంపించింది. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎన్నికల సంఘం అందుకు అనుగుణంగా బ్యాలెట్ బాక్సులను ఏర్పాటు చేయాలని కోరింది. మరోవైపు హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాల్సి ఉంది.

డెస్క్

**ఖమ్మం :**

రాష్ట్రంలో యూరియా కొరత లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. వర్షాకాలంలో వరద పరిస్థితులు అప్రమత్తత సహాయక చర్యలు, సంక్షేమ పథకాల అమలుతీరు పై ఖమ్మం, భద్రాది కొత్తగూడెం జిల్లాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

పిటిసి